## ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ ను

# రెనివల్ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేయాలి.

- ఆర్డిటి సంస్థ పైన బీజేపీ కుట్రలను మానుకోవాలి.
- నిధుల విడుదల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు కృషి చేయాలి.
- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 26:** ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యూవల్ చేసి ఆర్డిటి సేవలు అనంతపురం జిల్లాలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం అధికార పార్టీ నేతలు కృషి చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. దేశంలోని కేంద్ర ప్రభుత్వం బిజెపి మత రాజకీయాలకు స్వంచంద సంస్థలు కూడా విలవిలా ఆడుతున్నాయి. ముఖ్యంగా వెనుక బడిన రాయలసీమ జిల్లాలలో పేదరిక నిర్మూలన కోసం, పండ్ల తోటల అభివృద్ధి కోసం, దళితుల, గిరిజన కుటుంబాలలోను, బలహీన వర్గాల బిడ్డ లకు నాణ్యమైన విద్య ను, వైద్యం ను, మానసిక వికలాంగుల కు, దివ్యాంగులకు అనేక రకాల సేవలు అందిస్తున్న, గ్రామీన ప్రాంతాలలో పేద లకు ఇంటి నిర్మాణం తో పాటు, క్రీడల అభివృద్ధి కోసం, వాన నీటి సంరక్షణ కోసం చెక్ డ్యామ్ నిర్మాణాలు, పేద రైతు లకు వ్యవసాయ సోలార్ పంపు సెట్లు అందచేయడం ఇలా ఎన్నో రకాలుగా సేవలు అందిస్తూ గత ఆరు దశాబ్దలుగా ఉచిత సేవలు అందిస్తూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కలిపిస్తూ నీతి నిజాయితీ గా సేవలు అందిస్తూ లక్షలాది మంది కి ఉపయోగ పడే రూరల్ డెవలప్ మెంట్ సంస్థ పైన కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధకరం. అని నాగరాజు రాజకీయాలు వేరు సర్వీస్ వేరు, ఇక్కడ ఎలాంటి లాభ పేక్ష లేకుండా కేవలం ఒక సామాజిక స్పృహ తో ఒక కుటుంబం కొన్ని సంవత్సరాలనుండి తమ సొంత కష్టం తో నిధులను సేకరించి జిల్లా లో పేద ప్రజల కు మంచి చేయడం కోసం పని చేస్తా ఉంటే ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎవరు అధికారం లో ఉన్న కూడా ఆర్ డి టి సంస్థ చేసే సేవా కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యే పరిస్థితి ఉండేది. అని పోతుల నాగరాజు అన్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలనుండి బీజేపీ కేంద్రం లో అధికారం చేపట్టిన అప్పటి నుంచి విభజన రాజకీయాలు చేస్తా,మతం పేరు తో రాజకీయాలు, అభివృద్ధి చేస్తా ఉంది. ఇది ప్రజాస్వామ్యం లో మంచిది కాదు. ప్రజల అభివృద్ధి సంక్షేమ రాజకీయాలు ఎవరు చేసిన అది సమాజంకు మేలు జరుగుతుంది కానీ నిస్వార్థంగా ప్రజల కు సేవా చేస్తున్న ఒక సంస్థ పైన మతం ముసుగులో కక్ష కట్టి ఆ సంస్థ కు వస్తున్న విదేశీ నిధులను ఆపడం, ఆ సంస్థ కు సంబందించిన ఎఫ్ సి ఆర్ ఏ ను ను రేనివల్ చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం



మంచి పరిణామం కాదు. అందుకే బిజెపి నేతలకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి విజ్ఞప్తి చేయడం ఏమిటి అంటే జిల్లా లో పేదరిక నిర్మూలన కోసం నిజాయితీ గా పనులను చేస్తున్న RDT సంస్థ కు మనం అందరం అండగా ఉద్దాం. మీరు మీ పార్టీ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి నేతలు కేంద్రలోని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలని, డా.పోతుల నాగరాజుకోరారు.

## ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు

# జాగ్రత్తలు చేపట్టి చోరీలకు అడ్డుకట్ట వేయండి

- పోలీసులతో సహకరించి జిల్లా పోలీసుశాఖ చేసే సూచనలు పాటించాలని విజ్ఞప్తి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి

**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 26:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోని ప్రజలువేసవి సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్లు, ప్రాంతాలకు వెళ్ళే జిల్లా ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. అహర్నిశలు కష్టపడి సంపాదించిన సొమ్ము, విలువైన వస్తువులు దొంగలు పాలు కాకుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**దొంగతనాల నియంత్రణ కోసం ప్రజలకు సూచనలు :**

ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు లేదా పెళ్లి ముహూర్తాలు, విహార యాత్రలకు వెళ్లేవారు ఇళ్ళల్లో విలువైన బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచి వెళ్లకూడదువిలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ... లాకర్లు లేని ప్రజలు వాటిని తమకు బాగా తెలిసిన నమ్మకమున్న వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలిఒకవేళ... విలువైన వస్తువులు బ్యాగులు/సూట్ కేసులలో తమ వెంట తీసికెళ్లాలనుకుంటే ప్రయాణ సమయాలలో బస్సులు, రైళ్లు, ఆటోలు లేదా ఇతర వాహనాలలో వెళ్లేటప్పుడు నిత్యం అప్రమత్తంగా ఉండాలి. గమ్యస్థానం చేరే వరకు అపరిచితులు, అనుమానితులతో మాటలు కలపడం లేదా వారు ఇచ్చే తినబండారాలు తినడం చేయరాదు. విలువైన ఆభరణాలు కల్గిన బ్యాగులను లగేజీ క్యారియర్ లో ఉంచకుండా దగ్గరగా ఉంచుకోవాలలి సెలవులు ముగించుకుని సొంత ఇళ్లకు చేరే వరకు పాలు, పెరుగు వేసే వారికి మరియు పేపర్ బాయ్ లకు వద్దని చెప్పాలి. ఊళ్లకు వెళ్లే విషయం చెప్పరాదు. ఇంటి బయట చెప్పులు వదలి వెళ్లాలిఇంటి బయట/వరండా లేదా ఇంట్లో కనీసం 1 లేదా 2 లైట్లు వేసి వెళ్లాలి. బాగా నమ్మకమున్న ఇరుగు పొరుగు వారిని మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. అపార్టుమెంట్లు, కాంప్లెక్సులు, తదితర వ్యాపార సముదాయాల భద్రతలో భాగంగా సి.సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు 24/7 సెక్యూరిటీ గార్డులతో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు వేసవి సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకోవాలిలి వేసవి ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని ఇంటి బయట, మిద్దెలపై పడుకునే వారు అజాగ్రత్తగా ఉండొద్దండి. కింద ఆభరణాలు ఉంచి డాబాలపై పడుకోకండి లి ఇళ్లకు వేయడానికి నాసిరకం తాళాలు వాడకూడదు. తాళం వేసినట్లు కనపడకుండా కర్టెన్స్ వేయాలి. గేటు లోపలి భాగంలో లాక్ చేసి వెళ్లాలి. అని జగదీష్ ఎస్పీ తెలిపారు. అలాగే ఊళ్లకు వెళ్లే విషయం ఎవరికీ చెప్పరాదు. ఇంటిలో పనిమనిషి ప్రతి రోజు కూడా వచ్చి వరండాలో క్లీన్ చేసి వెళ్ళమని చెప్పాలి. ఊళ్లకు, విహార యాత్రలకు వెళ్లే సమయంలో వాహనాలను పార్క్ చేసి పక్కాగా లాక్ చేసి తాళాలు వెంట తీసికెళ్లాలి... పూలకుండీల్లో, మ్యాట్స్ , తల దిండు మరియు పరుపుల కింద మరియు



చెప్పులు స్టాండులో పెట్టి వెళ్లకండి అని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. అలాగే , సొంత ఊర్లకు వెళ్ళే వారు ప్రజలకు పోలీస్ వారు ఇచ్చే ఉచిత సేవను, స్థానిక పోలీస్ వారికి చెప్పి LHMS అనే కెమెరాలను ఉపయోగించుకొని దొంగతనము జరుగకుండా చూసుకోవాలి.లి ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి

## హైకోర్టు జడ్జ్ జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్ గారికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి.



**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 26:** అనంతపురంలోని జిల్లా ఎస్పీ ఆఫీస్ లో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జ్ మరియు అనంతపురం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి, వర్క్‌షాప్ యొక్క ఎక్స్-అఫీషియో చైర్‌పర్సన్ జడ్జ్ జస్టిస్ జి రామకృష్ణ ప్రసాద్ న్యాయాధికారుల వర్క్ షాప్ లో పాల్గొనేందుకోసం జిల్లా పర్యటనకు విచ్చేసిన. హైకోర్టు జడ్జ్ జస్టిస్ జి రామకృష్ణ ప్రసాద్ గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి. మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిలను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా జడ్జి మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 26:** అనంతపురం జిల్లాకు ఈరోజు విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిలు జి.రామకృష్ణ ప్రసాద్ గారిని మరియు ఎ.హరిహరనాథ శర్మ గారిని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా జడ్జి భీమారావు గారు మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు పి.జగదీష్ , మతి వి.రత్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## పెదపూడి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 26:** పెదపూడి మండలం పెదపూడి ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గోన్ని, అధికారులతో మండలంలోని పలు సమస్యలపై చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, ఎంపీపీ,ఎంపీటీసీలు, సర్పంచులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ విజ్ఞాన్ నర్సింగ్ కాలేజీ అకాడమీ విద్యార్థినిల ఆధ్వర్యంలో అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 26:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శ్రీ విజ్ఞాన్ నర్సింగ్ కాలేజీ అకాడమీ నర్సింగ్ విద్యార్థిని ల ఆధ్వర్యంలో శనివారం ధర్మవరం మండలం గొట్లూరు అనాథ ఆశ్రమం లో ప్రిన్సిపాల్ సునంద ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వృద్ధులకు విజ్ఞాన దాయకం అయిన విషయాలు వివరించారు. స్వచ్ఛభారత్ పరిశుభ్రత గురించి తెలియజేసారు. పాల్గొన్న విద్యార్థిని లలో జ్యోతి, మహేశ్వరీ, శిల్ప, మానస, ప్రశాంతి, శైలజ, భవిక, యస్వంతి, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులు ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి మౌనం పాటించిన సబ్ రిజిస్టర్ కార్యాల సిబ్బంది డాక్యుమెంట్ రైటర్స్



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 26:** పహల్గాంలో ఉగ్రవాద పిరికిపంద చర్య అని భారత ప్రజాస్వామ్యం పైనే దాడిగా భావిస్తూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలని ధర్మవరం సబ్ రిజిస్టర్ ఆఫీసర్ సిబ్బంది మరియు డాక్యుమెంట్ రైటర్స్ తీవ్రంగా ఖండించారు. డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముందు పహల్గంలో ఉగ్రవాదుల చేతిలో కిరాతకంగా హత్య గావించబడ్డ వారికీ మౌనం పాటిస్తూ, నివాళు లర్పించారు.. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు హిందువునే లక్ష్యంగా చేసుకొని అత్యదునిక ఆయుధాలతో వేటాడి వెంటాడి చంపడం చాలా దుర్మార్గమన్నారు. భార్య పిల్లల ముందే తమ కుటుంబీకులను చంపడంతో తీవ్ర భయంతో పరుగులు తీసిన వారిని చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. గతంలో కూడా ఉగ్రవాద ముస్కరలు బహిరంగ ప్రదేశాల్లో బాంబులు పేల్చి అనేకమందిని పొట్టన పెట్టుకోవడం జరిగిందని ఈ ఉన్మాదుల ఆటలు కట్టించకపోతే మరిన్ని ప్రాణాలు గాల్లో కలిసి పోతాయన్నారు. మూడంచల భద్రత కలిగినటువంటి జమ్మూ కాశ్మీర్ లోకి ఉగ్రవాదులు ఎలా ప్రవేశించారు సమగ్రమైన విచారణ చేపట్టి సహకరించిన వారిని వదిలిపెట్టరాదన్నారు అని డిమాండ్ చేశారు. పహల్గాం మృతుల్లో ఏపీకి చెందిన వారు ఉండడం మరింత బాధకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు చాంద్ బాషా, అల్లం రామాంజి, మల్లికార్జున్, బాలాజీ, గోపి, వాజీద్, జావెద్, భాస్కర్, మహేంద్ర, కీర్తి, నాగార్జున, పామిశెట్టి మల్లికార్జున, ధను, అనీల్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## మే 10 నుండి 12వ తేదీ వరకు

# దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 26:** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మే 10 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. స్వామి, అమ్మవార్లు ఆలయ పుష్కరిణిలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందులో భాగంగా మే 10న శ్రీ కృష్ణ సమేత గోదాదేవి మూడు చుట్లు, మే 11న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఐదు చుట్లు, మే 12న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఏడు చుట్లు తెప్పలపై తిరిగి కనువిందు చేయనున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## టిడిపి దాడిలో గాయపడిన నాయకుడిని పరామర్శించిన వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 26:** శింగనమల మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు అంజన్ రెడ్డి పై ఇటీవల టిడిపి నాయకులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో గాయపడిన అంజన్ రెడ్డిని వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి వ్యక్తిగతంగా గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, దాడికి గల కారణాలను విచారణ చేశారు. నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి వెళ్లి, ఉద్యోగం



రాలేదని మనస్థాపంతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సి. హరనాథ్ రెడ్డి (28) కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జమ్మూ కాశ్మీర్ సంఘటన కు

# జామియా మసీద్ కమిటీ స్పందన.. ర్యాలీ

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 26:** ధర్మవరం జామియా మస్జీద్ కమిటీ సభ్యులు మరియు ధర్మవరంలోని ప్రతి ఒక్క మస్జిద్ కమిటీ సభ్యుల తెలియజేయు విషయం ఏమనగా కాశ్మీర్ పేహల్గం అమాయక ప్రజలు పై జరిగిన కాల్పుల దృష్ట్యా వారికి సంతాపం తెలుపుటకు ఈరోజు జామియా మజీద్ నందు అసర్ నమాజ్ విలేకరుల సమావేశం జరిగింది జామియా మసీద్ కమిటీ పెద్దలు అబ్దుల్ ఖాదర్ షాబ్, సెక్రటరీ హైదర్ వలీ, అబు తాహిర్ మూలాన, నాగూర్




హుస్సేన్, ఎన్ ఫారూఖ్, అయూబ్ ఖాన్, నూర్ మొహమ్మద్, ఇమ్రాన్, మదర్ వలి, టిప్పు సుల్తాన్ టీం హెచ్ షబ్బీర్, టీం యువకులు, మరియు ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు